ప్రజాశక్తి

గురువారం 15 ఆగష్టు 2024 12 పేజీలు



ప్రకాశం



బాపట్ల

బదిలీలకు రంగం సిద్ధం

- నేడో, రేపో జీవో ఇవ్వనున్న ప్రభుత్వం
- జిల్లా అధికారులను సిఫార్సు చేసిన ఎమ్మెల్యేలు
- మంత్రి డోలా ఆమోదం తెలిపాకే బదిలీకి అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధికారుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. దీనికి సంబంధించిన జీవో ఇచ్చేందుకు తుది కసరత్తు చేస్తోంది. ఈ నెల 31లోపు బదిలీల ప్రక్రియను పూర్తిచేయాలనే ఆలోచనలో ఉంది. రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతోనూ బుధ వారం నాడు ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. బదిలీలపైనే చర్చించారు. ఇక జిల్లాస్థాయిలో ఇప్పటివరకూ కలెక్టర్, ఎస్పీల బదిలీలు జరిగాయి. తహశీల్దార్లు, పోలీసుశాఖలో డీఎస్పీలు, సిఐల బదిలీలు జరిగాయి. కీలకమైన జిల్లా అధికారుల బదిలీల కోసం నెలరోజుల నుంచీ ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు అందరూ జిల్లా అధికారులకు సంబం ధించిన జాబితాలపై సంతకాలు చేసి పంపారు. అంతా సిఫార్సులతోనే నడు స్తోంది. ఈ విషయంలో 2లో



టిడిపిలో చేరిన మేయర్, వైసిపి కార్పొరేటర్లు

టిడిపిలో చేరిన మేయర్ సుజాత

- సైకిల్ ఎక్కిన డిప్యూటీ మేయర్ బుజ్జి, పలువురు వైసిపి కార్పొరేటర్లు

7లో



ఒంగోలులో భారీ జాతీయజెండాతో ర్యాలీ

దేశభక్తిని చాటేలా 'హర్ ఘర్ తిరంగా'

7లో



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జాతీయస్థాయి ఇన్‌స్పైర్ అవార్డులకు సంబంధించిన గోడపత్రాలను బుధవారం కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యార్థుల్లో సజనాత్మక తను వెలికి తీయాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేయాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఆవిష్కరించే నూతన ప్రయోగాలను ఇన్‌స్పైర్ అవార్డుల వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. సెప్టెంబర్ 15వ తేదీ వరకు విద్యార్థులు తమ ప్రయోగాల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయవచ్చన్నారు. జాతీయ స్థాయిలో ప్రయోగాలు ఎంపికైన విద్యార్థులకు రూ.పది వేలు నగదు బహుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, జిల్లా ఇంచార్జి డీఈఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో జి.రవీందర్, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల శాస్త్రీయ నామాలపై పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం పర్యావరణ పరిరక్షణకు దోహద పడే మొక్కల శాస్త్రీయ నామాలు గుర్తించడం, ఆ మొక్కల యొక్క ప్రయోజనాల గురించి వ్రాత పరీక్ష నిర్వహించారు. ఈ పోటీలను టిసిఆర్‌పి ఎక్స్టర్నల్ కమ్యూనిటి రిసోర్స్ పర్సన్ ఎన్ చక్రపాణి నిర్వహించారు. పదో తరగతి విద్యార్థిని ఎస్.శైలజ ప్రథమ, ఎం.కవిత ద్వితీయ, ఎస్.సుమతి తృతీయ బహుమతి సాధించారు. ఇంటర్‌లో కె.శ్రవంతి, ఎం.శాంతి, సిహెచ్ అనురాధలు ఎంపికయ్యారు. వీరికి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఎచ్ గురవమ్మ, మేరి సుజాత, జ్యోతి ఫ్లారెన్, యూనిక, అనిత, బేబి ప్రియాంక, నిహారిక, శైలజారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రణాళికతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. సర్పంచ్‌లకు, కార్యదర్శులకు యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైవి నాగేశ్వర ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు రామ సుబ్బయ్య, రమేష్ రెడ్డి, రామారావు నాయక్, దారా వెంకటేశ్వర్లు, నాగేశ్వర నాయక్, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, వాడాల పద్మ, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పెద్దదోర్నాలలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు.

గిద్దలూరు ఏరియా ఆసుపత్రికి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ సేవా అవార్డు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్: గిద్దలూరు ప్రాంతీయ ఆసుపత్రి ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ సేవల నిర్వహణలో వరుసగా రెండో సంవత్సరం జిల్లాస్థాయి అత్యుత్తమ సేవా ఆసుపత్రిగా నిలిచింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూరిబాబు జిల్లా కేంద్రం ఒంగోలులో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కలెక్టర్ ద్వారా ఈ అవార్డును స్వీకరించ నున్నారు.

బదిలీలకు రంగం సిద్ధం.!

(మొదటిపేజీ తరువాయి)

నేతల మధ్య కొంత సమన్వయ లోపం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే కొందరు అధికారులు తమకు అనుకూలంగా ఉన్న ఎమ్మెల్యేను పట్టుకొని వారి నుంచి మద్దతు పొందారు. అనంతరం మిగతా ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టుకున్నారు. ఇలా ప్రతి అధికారికి సంబంధించి ఎవరిని పెట్టాలనే దానిపై అందరి సంతకాలతో పత్రం తయారుచేసి ప్రభుత్వానికి పంపారు. ఎమ్మెల్యేలు పెట్టిన తర్వాత మంత్రి డోలా వీరాంజనేయస్వామి సంతకం పెట్టాల్సి ఉంది. ఆయన ఒకరిద్దరు అధికారులకు సంబంధించిన పత్రాలపైనే సంతకం పెట్టారని తెలిసింది. మిగతా వారి విషయంలో ఇంకా ఆయన తుదినిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వాస్తవానికి జిల్లా అధికారులను ఎవరిని పెట్టాలనే దానిపై మంత్రితో ఎమ్మెల్యేలు భేటీ అవ్వాలి. అందరూ చర్చించి సమన్వయంతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అలా జరిగినట్లు కనిపించడం లేదు. ఎమ్మెల్యేలను పట్టుకొని సిఫార్సులు చేయించుకుంటున్నారు. చివరిలో మంత్రితో సంతకం పెట్టించే బాధ్యత కూడా ఎమ్మెల్యేలే చూసుకుంటారనే భావనలో అధికారులు కనిపిస్తున్నారు. ఇప్పటికే జిల్లా అధికారులు ఎవరనే జాబితా కూడా తయారు చేశారు. అయితే ఈ జాబితాపై ఏకాభిప్రాయం ఎంతమేరకు ఉందనేదీ చర్చగా మారింది. అందరూ కూర్చుని ఏ శాఖకు ఎవరిని పెట్టాలనే చర్చ మాత్రం చేసినట్లు కనిపించడం లేదు. దీని వల్ల భవిష్యత్‌లో అధికారులు సమన్వయంతో పనిచేస్తారా? లేదా? అనేదీ చూడాలి. జిల్లా అధికారులు మాత్రం ఎమ్మెల్యేలను పట్టుకునే జాబితాలోకి ఎక్కారన్నది సుస్పష్టం. రాష్ట్ర ప్రభుత్వం ఈ జాబితా ఆధారంగానే పోస్టింగులు ఇవ్వనున్నది. ఏదేమైనా బదిలీలపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

16న కలెక్టర్ కత్తి చంద్రయ్య జయంతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా మొట్టమొదటి కలెక్టర్ కత్తి చంద్రయ్య 100 సంవత్సరాల జయంతి వేడుకలు ఈనెల 16న స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు చంద్రయ్య మనవరాలు అంగలకుర్తి నిహారిక తెలిపారు. బుధవారం ఏంసీప భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. చంద్రయ్య జయంతి వేడుకలకు మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రజలు, కత్తి చంద్రయ్య అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విలేకర్ల సమావేశంలో కత్తి చంద్రయ్య మనవడు సందీప్, అంగలకుర్తి కనిష్కా ఆనంద్ పాల్గొన్నారు.

జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలాన్ని ఆస్పిరేషన్ బ్లాక్‌గా గుర్తించినట్లు డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్ అన్నారు. అందులో భాగంగా యర్రగొండపాలెం మండలంలో ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, అనుబంధ సేవలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి అంశాలపై ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. బుధవారం యర్రగొండపాలెంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా సాయికుమార్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి రైతు పొలంలోని మట్టిని సేకరించి భూసార పరీక్షలు చేసి మట్టి ఆరోగ్య కార్డులను అందజేయాలన్నారు. డ్వాక్రా పొదుపు సంఘాలను గుర్తించి వారికి రివాల్వింగ్ ఫండ్‌తో పాటు పొదుపు రుణాలు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎంపీడీవో వైవి నాగేశ్వర ప్రసాద్, ఈవోఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డితో పాటు మండలంలోని అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారుల

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి - మద్దిపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాకా అరుణ ఆధ్వర్యంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించిన విషయాలపై సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో అరుణ

తహశీల్దార్‌ను కలిసిన విశ్రాంత ఉద్యోగులు

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు తహశీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డిని విశ్రాంత ఉద్యోగ సంఘ సభ్యులు కలిసి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జి.రవీంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి ఎం.భాస్కర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ మూర్తయ్య, ఎం.రామచంద్రారెడ్డి, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 15 ఆగస్టు 2024

మేయర్ పార్టీ మారినా..

వైసిపి చేతిలోనే మెజారిటీ కార్పొరేటర్లు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వైసిపి నుంచి కార్పొరేటర్‌గా గెలిచి మేయర్ అయిన గంగాడ సుజాత ఆపార్టీని వీడి బుధవారం టిడిపిలో చేరారు. ఆమెతో కలిపి ఇప్పటి వరకు టిడిపి కూటమి కార్పొరేటర్ల బలం 23కు చేరింది. అయితే ఇంకా 27మంది కార్పొరేటర్లు వైసిపి పక్షానే ఉన్నారు. మేయర్ స్థానం వైసిపి చేజారినా ఒంగోలు కార్పొరేషన్‌లో మెజారిటీ స్థానం మాత్రం ఇంకా వైసిపికే ఉంది. ఈ విషయం ప్రస్తుతం కార్పొరేషన్ వర్గాలలో చర్చనీయాంశం అయ్యింది. సాధారణ ఎన్నికలకు ముందు కొంతమంది వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరారు. ఆ తరువాత వైసిపి నుంచి గెలిచిన పలువురు కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు క్యూ కట్టారు. ఆఖరిగా బుధవారం మేయర్ సుజాత, డిప్యూటి మేయర్ బుజ్జి పార్టీ ఫిరాయించారు. మేయర్‌తోపాటు భారీగా వైసిపి కార్పొరేటర్లు టిడిపిలో చేరుతారని గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. అయితే బుధవారం టిడిపిలో చేరిన వారిని గమనిస్తే మేయర్, డిప్యూటి మేయర్‌తోపాటు మరో ముగ్గురు కార్పొరేటర్లే ఉన్నారు. అంతా కలిపి కూడా ఇప్పటి వరకు వైసిపిని వీడి టిడిపిలో చేరిన కార్పొరేటర్ల సంఖ్య 16 మాత్రమే. టిడిపి ఆరుగురు, జనసేనకు ఒక కార్పొరేటర్ ఉన్నారు. అంతా కలిపి టిడిపి కూటమి బలం 23. ఒంగోలు ఎంపీ, ఒంగోలు ఎమ్మెల్యే, సంతనూతలపాడు ఎమ్మెల్యేకు ఎక్స్ అఫిషియో సభ్యులు హోదాలో కార్పొరేషన్‌లో ఓటు హక్కు ఉంటుంది. 50 మంది కార్పొరేటర్లు ఉన్న ఒంగోలు కార్పొరేషన్‌లో ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలను కలిపి ఓట్లు సంఖ్య 53. 27 మంది కార్పొరేటర్లు ఎవరి చేతిలో ఉంటే వారు కార్పొరేషన్‌లో మెజారిటీలో ఉన్నట్లు అవుతోంది. ఈలెక్కన కూటమి పక్షాన 26 ఓట్లు ఉంటే వైసిపికి 27 ఓట్లు ఉన్నాయి. దీంతో మేయర్ పార్టీ మారినా కార్పొరేషన్‌లో కార్పొరేటర్ల పరంగా చూస్తే వైసిపికే మెజారిటీ ఉంది. ఈ విషయంపై అటు టిడిపి, ఇటు వైసిపి నేతల్లో తీవ్రమైన చర్చ జరుగుతోంది. మేయర్‌తోపాటు వైసిపిని వీడి టిడిపిలో చేరే కార్పొరేటర్ల సంఖ్య భారీ సంఖ్యలో ఉంటుందని పెద్ద ఎత్తున చర్చ జరిగిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న పరిణామం టిడిపి శ్రేణులకు కొంత లోటుగానే చెప్పొచ్చు. ఎంత మంది వైసిపి కార్పొరేటర్లను టిడిపిలో చేర్చుకున్నా ఇంకా మెజారిటీ ఫిగర్ మాత్రం వైసిపి చేతిలో ఉండటం ప్రస్తుతం టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేని విషయం.





పట్టుబడిన నిందితులతో పోలీసులు

గంజాయి ముఠా అరెస్టు

ప్రజాశక్తి - మద్దిపాడు

అంతర్ జిల్లా గంజాయి ముఠాను అరెస్టు చేసినట్లు ఒంగోలు రూరల్ సిఐ ఎన్.శ్రీకాంత్ తెలిపారు. ఒంగోలులోని సిఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన లక్ష్మీనారాయణ, కనిగిరి మండలం చాకిరాలకు చెందిన కొండారెడ్డి, ఒంగోలు టౌన్ ఇస్లాం పేటకు చెందిన ఆరిఫ్, కనిగిరి టౌన్‌కు చెందిన బాలరాజు, చీమకుర్తి టౌన్‌కు చెందిన అంకమరాజు చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. జల్సాలకు డబ్బు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయన్న ఆశతో విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. మద్దిపాడు మండల పరిధిలోని గుల్లాపల్లిలో గుండ్లకమ్మ ఆర్చి వద్ద ఐదుగురు నిందితులను పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15 వేలు విలువైన 10 కేజీల గంజాయి, రూ.లక్ష విలువైన 100 కేజీల రాగి వైరు, సెల్ ఫోన్లు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ ఒక లక్ష ఎనభై వేలు ఉంటుందని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఒంగోలు రూరల్ సిఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్సై మహేష్, తన సిబ్బందితో కలసి నిందితులను పట్టుకున్నారు. వీరిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు బుధవారం నాగులుప్పలపాడులో పోలీసులు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాటిలో 12 వాహనాలకు సరైన పత్రాలు లేనందున కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

తిరంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ బుధవారం జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ జెండాతో సెల్ఫీ ఫోటోలను తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. వాహనాలకు సైతం జాతీయ పతాకాలను తగిలించుకొని నగరం, పట్టణాలలో ప్రదర్శనలు చేసేలా ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా నుంచి కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ జె వెంకట మురళి జాతీయ జెండాను చేతబూని ఫోటోలు తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేశారు.

ప్రైవేటు టీచర్లకు అవార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రైవేట్ విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులకు కూడా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేయాలని ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ యూనియన్ యర్రగొండపాలెం నియోజకవర్గ కన్వీనర్ గుమ్మా రాజయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో అక్షరాస్యతలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించ డానికి ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల సిబ్బంది కృషిని గుర్తించాలన్నారు.

వేడుకలకు ఇబ్బందులు లేకుండా చూడాలి

పెరేడ్ రిహార్సల్స్ పరిశీలించిన జిల్లా ఎస్పి



రిహార్సల్స్ పరిశీలిస్తున్న ఎస్పి దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్‌ను జిల్లా ఎస్పి పరిశీలించారు. ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుండి జిల్లా ఎస్పి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శన పరిశీలించి కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళకువలు సూచించారు. గురువారం మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిథులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, తదితర వేడుకలకు విచ్చేయనున్న స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రతలో ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌పి(క్రైమ్) శ్రీధర్ రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పి అశోక్ బాబు, ఆర్‌ఐలు రమేష్ కష్ణన్, రమణా రెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులపై దాడికి నిరసనగా ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

దేశంలో వైద్యులపై జరుగుతున్న దాడులను నిరశిస్తూ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు నగరంలో డాక్టర్లు ర్యాలీ చేపట్టారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల నుంచి చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ ఇటీవల కోల్‌కతాలో జరిగిన అత్యాచారం, హత్యను ఖండించారు. ఈ దుర్ఘటన యావత్ భారతావని నివ్వెరపోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రూన్సీ, డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్నే వీరయ్య చౌదరి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ జాలాది మణిబాబు, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రావిపాటి జయశేఖర్, డాక్టర్లు నల్లూరి రాఘవరావు, విద్యాశంకర్, సుబ్బానాయుడు, రామమోహన్‌రావు, కెఆర్‌వి ప్రసాద్, మణిమాల, రోహిణి, తిరుమలరావు, ప్రభాకర్‌రావు, ఆనంద్, సుధాకర్, హిమబిందు, సమత, రవి, కొల్లా నాగేశ్వరరావు, కంచర్ల హనుమంతరావు, నాగయ్య నాయుడు, మాధవీలత, కల్పన, నామినేని కిరణ్, కళ్యాణ్ వర్ధన్, రామకృష్ణ, రామారావు పాల్గొన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్యాంబాబు

సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి శ్యాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

పట్టణంలోని సబ్‌జైలును బుధవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా జైలు ఆవరణంలో ఉన్న వంటశాల, స్టోర్ రూమ్, ఖైదీల బ్యారెక్‌లను పరిశీలించి రిమాండ్ ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ క్షణికావేశంలో నేరాలకు పాల్పడితే అన్ని విధాలా నష్టపోతారన్నారు. జైలులో అందుతున్న అందుతున్న వసతుల గురించి ఖైదీలను ఆరా తీశారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోవడానికి స్తోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైలు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, న్యాయవాది కడియం రామయ్య, పారా లీగల్ వాలంటీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాలలో పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని బీసీ కాలనీలో బుధవారం యాంటీ లార్వా కార్యక్రమంలో భాగంగా వైద్య సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్, మలేరియా సూపర్‌వైజర్ ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ నీటి నిలువ ఉన్న తొట్లను, డ్రమ్ములను ఖాళీ చేశారు. నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఏబేట్ ద్రావణాన్ని పిచికారీ చేశారు. వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు వివరించారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాపించి అనేక జబ్బులకు కారణం అవుతాయని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త పి.మల్లేశ్వరి దేవికి తగు సూచనలు, సలహాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సిహెచ్ రమేష్, మలేరియా సూపర్ వైజర్ ఇజ్రాయిల్, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు సుకన్య, రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు మల్లేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బాల్య వివాహాలతో అనేక అనర్థాలు జరుగుతాయని సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఏపీఎం మందా మరియబాబు అన్నారు. బుధవారం పుల్లలచెరువు మండలంలోని రాచకొండ గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మందా మరియబాబు మాట్లాడుతూ బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా బాల్య వివాహాలను అరికట్టవచ్చునని చెప్పారు. మెరుగైన సమాజ నిర్మాణంలో అంతా భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ బిచ్చ నాయక్, సర్వేయర్ లక్ష్మా నాయక్, ఏఎన్ఎం శ్రీదేవి, నిర్మల, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికులను తొలగించడం అన్యాయం

సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మున్సిపల్ కార్మికులను అక్రమంగా తొలగించడం అన్యాయమని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ అన్నారు. ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మూడో రోజు కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను అక్రమంగా తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నా మన్నారు. కార్మికులు రాజకీయాలకతీతంగా మార్కాపురం మున్సిపల్ కార్యాలయంలో గత 20 సంవత్సరాలుగా పట్టణంలో తమ విధులు నిర్వహించడంలో అనేక మంది అధికారులు మెప్పు పొందారని, కార్మికులను ఎటువంటి కారణం లేకుండా ఏకపక్షంగా కొంతమందిని డ్యూటీలకు మానుకోండి అని చెప్పడం దారుణమని వాపోయారు. కార్మిక చట్టాలను అమలు చేయవలసిన అధికారులు అందుకు విరుద్ధంగా కార్మికులను తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల పట్ల కమిషనర్ వైఖరిని ఆయన ఖండించారు. తొలగించిన కార్మికులను వెంటనే విధులు తీసుకోవాలని లేకుంటే కార్మికులంతా ఐక్యంగా తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య యూనియన్ అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు, జి.హరి, పి.శ్రీను, ఆరేపల్లి రమణ, నాసరయ్య, ఎస్.కె ఇమాంసా, సలాం ఖాన్, అల్లూరయ్య, గురునాథం, ఎస్.కె.యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



పురపాలక సంఘం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టిన కార్మికులు

గిద్దలూరు పట్టణ సీఐగా సురేష్

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు పట్టణ నూతన సీఐగా కె.సురేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా మాచర్ల రూరల్ సర్కిల్ సీఐగా పనిచేస్తూ అక్కడి నుండి గిద్దలూరు పోలీస్ స్టేషన్‌కు సీఐగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ వైవీ సోమయ్య పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.


బాధ్యతలు స్వీకరించిన సీఐ సురేష్

రూరల్ సిఐగా రామకోటయ్య

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జె.రామకోటయ్య బుధవారం గిద్దలూరు పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన సీఐని పోలీసులు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.


సీఐ రామకోటయ్య

జోత్స్నాదేవికి కలెక్టర్ అభినంధనలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఇటీవల అమెరికాలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పాన్ అమెరికన్ ఇంటర్నేషనల్ మాస్టర్స్ గేమ్స్-2024లో పాల్గొని కాంస్య పతకం సాధించిన స్థానిక పివిఆర్ బాలికల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.జోత్స్నాదేవిని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అభినందించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జోత్స్నాదేవి కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. జోత్స్నాదేవి భవిష్యత్తులో మరిన్ని మెడల్స్ సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.


జోత్స్నాదేవిని అభినందిస్తున్న కలెక్టర్


వేషధారణలో చిన్నారులు

సమరయోధుల వేషధారణలో చిన్నారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక మంగమూరు రోడ్డులోని ఫ్రీడమ్‌బర్డ్స్ ప్లేస్కూల్‌లో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ నాయుడు మాల్యాద్రి మాట్లాడుతూ దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అందరూ మొక్కలు నాటాలని కోరారు.

ఉమ్మడివరంలో బడిబాట ర్యాలీ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని ఆర్.ఉమ్మడివరంలో సార్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎంపియూపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో బడిబాట ప్రచార ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చదువు యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, జాన్ వివేక్, నాగరాణి, రమణమ్మ, సార్డ్స్ బాల ప్రకాశం ప్రాజెక్టు ఏపీఎం మందా మరియబాబు, శశి, ధర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దూదేకుల సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర మైనారిటీ శాఖామంత్రిని కలిసిన పెద్ద మస్తాన్

ప్రజాశక్తి - తర్లుపాడు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నూర్ భాషా దూదేకుల సామాజికవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఏపీ నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు, కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. నూర్ బాషా దూదేకుల సామాజిక వర్గీయులను ఇండియన్ హిందూ దూదేకులుగా కాకుండా, ఇండియన్ ఇస్లాం దూదేకులుగా శాశ్వత జీవో విడుదల చేయాలని కోరారు. 20 లక్షలకు పైగా జనాభా కలిగిన దూదేకులకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. దూదేకుల సమస్యలు విన్న మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.


మంత్రి ఫరూక్‌ను కలిసిన పెద్ద మస్తాన్

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

ప్రజాశక్తి - కంభం రూరల్

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోస మనోహర్ అన్నారు. బుధవారం కంభం పట్టణంలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు సబ్సిడీ లోన్లు మంజూరు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలను ఏ ప్రభుత్వాలు వచ్చినా ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు.


సుబ్బారెడ్డికి నివాళులర్పిస్తున్న ఎంపి మాగుంట

ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి భారతీయుడిలో దేశభక్తి పెంపొందేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని మార్కాపురం ఉప కలెక్టర్ కె.రాహుల్ మీనా పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి దోర్నాల బస్టాండ్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఉప కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో వివిధ శాఖలకు చెందిన అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు జాతీయ జెండాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడటం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, కమిషనర్ ఐ.కిరణ్, డిఈ షేక్ సుభాని, తహశీల్దార్ కె.చిరంజీవి, పట్టణ ఎస్సై షేక్ అబ్దుల్ రహమాన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కంభం రూరల్: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కందులాపురం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఉచితంగా జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ మండలి ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఏ.సైమన్ విక్టర్, ఎంపీడీవో మస్తాన్ వలి, విజయలక్ష్మి, కార్యదర్శులు డి.బ్రహ్మయ్య సుధాకర్, అధ్యాపకులు ఎం.వి మురళీకృష్ణ, శిరీష కుమారిలతోపాటు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని గొబ్బూరు గ్రామంలో సర్పంచి అంగిరేకుల ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ముందస్తుగానే ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.


ర్యాలీ ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా


పెద్దారవీడులో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తాటిపర్తి సుబ్బారెడ్డికి ఎంపి మాగుంట నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోల్ సొసైటీ అధ్యక్షుడు తాటిపర్తి సుబ్బారెడ్డి భౌతిక కాయానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నివాళులు అర్పించారు. కోల్ సొసైటీ అధ్యక్షుడు తాటిపర్తి సుబ్బారెడ్డి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఒంగోలు భాగ్యనగర్ 3వ లైన్‌లోని నివాసంలో తాటిపర్తి సుబ్బారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈయన వెంట మాగుంట మాగుంట రాఘవ రెడ్డి, ఏఎంసీ మాజీ ఛైర్మన్ అయినాబత్తిన ఘనశ్యామ్, సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు ఉన్నారు.

టీడీపీ నాయకుడికి నివాళి

ప్రజాశక్తి - మద్దిపాడు

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త, నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్న పార్టీ వీరాభిమాని మండవ శ్రీనివాసరావు దశదినకర్మ నందిపాడులో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు మండవ జయంత్ బాబు హాజరై శ్రీనివాసరావు చిత్ర పటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు సేవలను గుర్తు చేసుకున్నారు. మంచి క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన మంచి కార్యకర్తని కోల్పోవటం పార్టీకి తీరనిలోటు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల సురేంద్ర, మండవ గోపీచంద్, కడియాల రఘుబాబు, నాయుడు భాను, సుద్దపల్లి అనిల్, రెబ్బవరపు ప్రభాకర్, పోకూరి శ్రీను, కోడూరు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఒరిగిన బస్సు.. తప్పిన ప్రమాదం..

- క్షేమంగా బయటపడిన విద్యార్థులు
- ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు
- వెలిగండ్ల మండలం మెగల్లూరుపల్లి వద్ద ఘటన



రోడ్డు మార్జిన్‌లో ఒరిగిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఆర్‌టిసి బస్సు రోడ్డు మార్జిన్‌లో ఒరిగిన ఘటనలో కళాశాల విద్యార్థులకు తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటన మండల పరిధిలోని మొగల్లూరు పల్లి వద్ద బుధవారం చోటు చేసుకుంది. ప్రతిరోజు కళాశాల విద్యార్థులు ఉదయం 8 గంటలకు సిఎస్‌పురం మండలం గోగులపల్లి నుంచి వెలిగండ్ల మండలంలోని కొట్టాలపల్లి, మరపగుం ట్ల నాగిరెడ్డిపల్లి నుంచి వెల్లిగండ్ల మీదుగా కనిగిరి వెళ్తుంటారు. సుమారు 100 మందికి పైగా ప్రతిరోజూ ప్రయాణిస్తుంటారు. ఈ క్రమంలో వెలిగండ్ల మండలం మొగులూరు పల్లి దగ్గర ఎదురుగా వస్తున్న ట్రాక్టరుకు సైడ్ ఇచ్చే క్రమంలో బస్సు రోడ్డు మార్జిన్‌లోకి దిగింది. ఎడమ వైపు టైర్లు మట్టిలో పూర్తిగా దిగబడిపోవడంతో బస్సు ప్రక్కకు ఒరిగింది. అప్రమత్తమైన డ్రైవర్‌ను ఆపాడు. రోడ్డు మార్జిన్ పక్కనే దాదాపు 7 అడుగుల లోతైన గుంత ఉంది. బస్సు పక్కకు ఒరగడంతో బస్సులోని విద్యార్థులు కేకలు వేసి ఆహాకారాలు చేశారు. విద్యార్థుల కేకలు విన్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులందరినీ బస్సులో నుంచి కిందకు దించారు. బస్సు ప్రమాదం గురించి తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు భయాం దోళనకు గురయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఇటీవల కాలంలో తారు రోడ్డు మీద కొత్తగా ఓ లేయరు వేసి మార్జిన్‌కు కొత్త మట్టి పోశారు. వర్షానికి మార్జిన్ తడిచింది. దీంతో బస్సు టైర్లు దిగబడిపోయాయి. దీంతో బస్సు ఓ వైప ఒరిగింది.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి : ఎస్‌ఐ

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని టంగుటూరు ఎస్‌ఐ పున్నారావు తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పిస్తూ బాష్యం స్కూల్ విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మీటర్ల జాతీయ జండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ డ్రగ్స్‌కు బానిసలైన అనేక మంది యువత తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్నట్లు తెలిపారు. తమ పిల్లలు కదలికలు, వారి అలవాట్లను తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఖాదర్‌బాషా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌ఐ పున్నారావు

ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు..

మధ్యాహ్న భోజనం అందించాలి

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరిలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అన్నా కాంటీన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మాజీ నాయకులు శేషయ్య కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 50 విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 150 మంది కలిపి మొత్తం 200 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం ఇంటి నుంచి తెచ్చుకునే వెసులుబాటు లేక పోవడంతో పస్తులతో గడపలేక, ఒక పూట మాత్రమే కళాశాలకు హాజరవుతున్న పరిస్థితి ఉన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ప్రారంభిస్తున్న అన్నా క్యాంటీన్ ద్వారా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించి వారి చదువులు సాఫీగా సాగేందుకు స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ ఉన్నత అధికారులు కృషి చేయాలని కోరారు.

ఖాతాదారులకు అండగా ఉంటాం

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతా దారులకు ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ బ్యాంకు మేనేజర్ ఎస్.విక్రమతేజ తెలిపారు. స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో కస్టమర్స్ డే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజరు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అదనంగా 0.5 వడ్డీ అందజేస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాలపై రూ.2 లక్షల నుంచి రూ.20 లక్షల రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా రుణాలు ఇస్తున్నట్లు ఇస్తున్నామన్నారు. పిఎంఇజిపి పథకం ద్వారా కారు, మోటార్, బైకులు 35 శాతం సబ్సిడీపై అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కారక్రమంలో విశ్రాంత ఎంఇఒలు కోటపాటి నారాయణ, మహంకాళి నరసింహారావు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ కోటేశ్వరరావు, టి.ప్రియాంక, శివకష్ణయాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు

ప్రజాశక్తి-దర్శి

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుతు శాఖ ఇఇ ఎస్‌కె.కరీం తెలిపారు. స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో జిల్లా సీనియర్ అకౌంటు అధికారి సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి, చీమకుర్తి ఏడీలు శ్రీనివాసరెడ్డి, కష్ణారెడ్డి, వేణుగోపాల్, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఇఇ కరీం

బూచేపల్లి సుబ్బారెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక బూచేపల్లి కమలాకరరెడ్డి పార్క్‌లోని బూచేపల్లి సుబ్బారెడ్డి స్మృతివనంలో సుబ్బారెడ్డికి నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్, బూచేపల్లి కల్యాణ మండపం సెంటర్లలోని సుబ్బారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బూచేపల్లి కల్యాణ మండపంలో మున్సిపల్ కార్మికులు, శ్రీసూర్య గ్రానైట్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. ఈమ కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి సతీమణి నందిని, సోదరి నర్రా ధనలక్ష్మి, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపురపు రాజ్యలక్ష్మి చంద్రం, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, కౌన్సిలర్లు పత్తి కోటేశ్వరరావు, రామబ్రహ్మం,భీమన వెంకటరావు, సుందరరామిరెడ్డి, తప్పెట బాబూరావు,శ్రీ సూర్య గ్రానైట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, దాసరి లక్ష్మీనారాయణ, ఎస్‌కె ఖాజా, పయ్యావుల రాజా, ఎంపిటిసి చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, దుంపా చెంచిరెడ్డి, మన్నం శ్రీధర్, మంచా హరికృష్ణ,బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.



సుబ్బారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు



దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని దాసిరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ కృష్ణబాజి తెలిపిన వివరాల ప్రకారం.. దాసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన కాటంరెడ్డి గురువారెడ్డి(52) తన పొలంలో మోటర్ ఆన్ చేయటానికి వెళ్లాడు. క్రింద పడి ఉన్న వైర్‌ను గమనించకుండా మోటార్ ఆన్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి బంధువులు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కృష్ణాబాజి కేసు నమోదు చేసి చేస్తున్నాడు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి ఎం. నిడమనూరు గ్రామానికి చెందిన రైతులు 1152 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1044 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధకారణాల చేత 108 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ. 358, అత్యల్పధర రూ.205, సరాసరి ధర రూ.312.23 పైసలు పలికింది.

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి చౌటపాలెం, దాదా నాయుడుపాలెం, పోలిరెడ్డిపాలెం, రామా యపాలెం, దాసిరెడ్డిపాలెం , కొండపి గ్రామాలకు చెందిన రైతులు 1084 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 966 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల 118 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.358, అత్యల్ప ధర రూ.204, సరాసరి ధర రూ.315.78 పలికింది.

ఉపాధి పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని ఎనిఒ టి.వాక్యావతి తెలిపారు. స్థానిక ఉపాధి కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో కూలీలకు అవసరమైన మేర పనులు కల్పించాలన్నారు. అధికారులు సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఎవరైనా విధినిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు బహూకరణ

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని పెద్దఇర్లపాడు జడ్‌పి హైస్కూల్‌కు రూ.10 వేల విలువైన వాటర్ ట్యాంకును పిల్లివారిపల్లెకు చెందిన దాత ఉండేల రమణారెడ్డి బుధవారం బహూ కరించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె. సుభాన్, ఉపాధ్యాయులు కష్ణ ప్రసాద్, కరణం శ్రీను ,గ్రామస్తుడు పెద్దిరెడ్డి పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న రాంబాబు

ఖైదీలకు ఉచిత న్యాయ సాయం

ప్రజాశక్తి-దర్శి

ఖైదీలు తమ సమస్యలు పరిష్కరించ ుకునేందుకు చొరవ చూపాలని జిల్లా లీగల్ సెల్ అథారిటీ జిల్లా కార్యదర్శి రాంబాబు తెలిపారు. దర్శి సబ్ జైలులోని ఖైదీలను బుధవారం కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ న్యాయ పరంగా ఖైదీలకు ఉచితంగా అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ వి.రమణ, న్యాయవాదులు మంజుల, మనోహర్, అమ్మ సురేష్ పాల్గొన్నారు.

దేశ సమగ్రతను కాపాడాలి : మంత్రి



ప్రజాశక్తి-టంగుటూరు

దేశ సమగ్రతను కాపాడటం అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరూ దేశ అభ్యున్నతి కోసం పాటు పడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో తన నివాసంలో మంత్రి స్వామి త్రివర్ణ పతాకాన్ని చేతపట్టి ఊపుతూ దేశం పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

ఎమ్మెల్యే విజయకుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎస్. విజయకుమార్ తెలిపారు. స్థానిక ఎంఎస్ఆర్ కళాశాలలో యువజాగృతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుడు స్వామి వివేకానంద, కీర్తిశేషులు మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌ను ఆదర్శాలను యువత ఆచరించాలన్నారు. అనంతరం ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరినారాయణ, సుదర్శన గ్రానైట్ అధినేత నూనె వెంకటసుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాత్రుని నాగార్జున, వివి.శివారెడ్డి, టిడిపి నాయకులు మన్నం ప్రసాద్, యడ్లపల్లి రామబ్రహ్మం, కందిమళ్ల గంగాధరరావు, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, జి.రాఘవరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయకుమార్

టిడిపిలో చేరిన మేయర్ సుజాత

- సైకిల్ ఎక్కిన డిప్యూటీ మేయర్ బుజ్జి, పలువురు వైసిపి కార్పొరేటర్లు

- కలిసికట్టుగా పనిచేస్తామన్న మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో ఆమె టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ టిడిపి కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. ఆమె బాటలోనే డిప్యూటి మేయర్ వేమూరి సూర్యనారాయణ (బుజ్జి), పలువురు వైసిపి కార్పొరేటర్లు కూడా సైకిలెక్కారు. వారందరినీ జనార్ధన్ పార్టీలోకి ఆహ్వానించారు. బుధవారం ఎమ్మెల్యే జనార్ధన్ స్వగ్రామమైన తూర్పునాయుడుపాలెంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. టిడిపి కార్పొరేటర్లు, వైసిపిని వీడి టిడిపిలోకి వచ్చిన కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించిన జనార్ధన్ అందరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. తరువాత మేయర్, డిప్యూటి మేయర్, పలువురు కార్పొరేటర్లను పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి కార్పొరేటర్లు ఆరుగురు, జనసేన కార్పొరేటర్ ఒకరితో కలిపి ప్రస్తుతం ఒంగోలు కార్పొరేషన్‌లో టిడిపి కూటమి కార్పొరేటర్ల బలం 23కి చేరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్దే తమ ధ్యేయమని చెప్పారు. తమ మీద నమ్మంతో ప్రజలు భారీ మెజారిటీతో తనను గెలిపించారని చెప్పారు. కార్పొరేషన్, కార్పొరేటర్లు తమ చేతిలో ఉంటే ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేయవచ్చని తెలిపారు. తమ ప్రాంతాల అభివృద్ధి కోసం టిడిపిలో చేరిన కార్పొరేటర్లను అభినందిస్తున్నామని చెప్పారు. కార్పొరేటర్లు అంతా కలిసికట్టుగా పనిచేసి నగర అభివృద్ధికి పాటుపడాలని, అందుకు తనవంతు తోడ్పాటునిస్తానని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా, నగర ప్రజలు సంతోషంగా ఉండేలా అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో జరిగిన అక్రమాలను వెలికితీస్తామని జనార్ధన్ చెప్పారు. భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఒంగోలును గంజాయి రహిత నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి మూడు నెలలకోసారి సమావేశం పెట్టి ప్రజా సమస్యలను చర్చిస్తామని, కార్పొరేటర్లు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, మరికొన్ని నెలలు గడిచిన తరువాత నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పోయి నగర అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. ఎమ్మెల్యే జనార్ధన్‌కు అభివృద్ధి మాంత్రికుడనే పేరు ఉందని, ఆయనతో కలిసి నగరాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడంలో భాగస్వాములమయ్యేందుకే టిడిపిలో చేరానని తెలిపారు. డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల కాలంలో నగరంలో కొంత అభివృద్ధి జరిగిందన్నారు. శాశ్వతమైన అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే జనార్ధన్ సహకారంతో నగరంలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు పాటుపడతామని చెప్పారు.

ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ ఉపయోగం

స్టేట్ కరాటే టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణను ఇస్తున్న నల్లూరి మోహనరావు అభినందనీయుడని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పేర్కొన్నారు. ఆత్మరక్షణకు మార్షల్‌ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయన్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన ఒంగోలు, మహాలక్ష్మి కళ్యాణ మండపంలో జరుగుతున్న ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల బ్రోచర్‌ను ఆయన నివాసంలో బుధవారం ఆవిష్కరించారు. దామచర్ల మాట్లాడుతూ 40 ఏళ్లుగా వేలాది మందికి కరాటేలో శిక్షణను ఇస్తున్న మోహనరావు ఇప్పటికీ కరాటే వత్తి ద్వారా ఎంతో మందిని శిష్యులను తయారుచేయడం గర్వకారణం అని పేర్కొన్నారు. చాంపియన్ షిప్ పోటీలలో కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

రాష్ట్రాల నుండి వెయ్యి మంది కరాటే విద్యార్థులు హాజరవటం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మండవ మురళీకృష్ణ, ప్రతిభ కళాశాలల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, వెంకట్రావు, నాగరాజు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటేలా 'హర్ ఘర్ తిరంగా'

జాతీయ పతాక ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆజాదీ కా అమత్ మహెూత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దేశభక్తిని చాటేలా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ఒంగోలు నగరంలోని చర్చి సెంటర్‌లో పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 700 మీటర్ల జాతీయ జెండా ర్యాలీని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావుతో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ చర్చి సెంటర్ నుండి రిమ్స్ హాస్పిటల్ వరకు నిర్వహించగా, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తూ మువ్వెన్నల జెండా చేత బట్టి ముందుకు సాగారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొనడం ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీ కా అమత్ మహెూత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు దేశభక్తిని చాటేలా వాడవాడలా ఈ నెల 9వ తేదీ నుండి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా యువతలో ముఖ్యంగా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేలా జిల్లావ్యాప్తంగా తిరంగా సెల్ఫీ పాయింట్స్, తిరంగా సిగ్నేచర్ క్యాంపెయిన్, తిరంగా యాత్రలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ, ఆజాదీ కా అమత్



జాతీయ పతాక ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

మహెూత్సవాన్ని పురస్కరించుకొని యువతలో దేశభక్తిని పెంపొందేలా పెద్ద ఎత్తున హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో 700 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి, సెట్నల్ సిఈఓ లోకేశ్వరరావు, హర్ ఘర్ తిరంగా నోడల్ అధికారి రవి కుమార్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎంపీ మాగుంట

పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన జాతీయ ర్యాలీలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా పాల్గొన్నారు. 700 మీటర్ల జాతీయ పతాకం రూపొందించి హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతం చేసిన పేస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యానికి ఎంపి మాగుంట అభినందనలు తెలియజేశారు.

పరేడ్ కవాతును సుందరంగా నిర్వహించాలి

- తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి - ఎస్పీ తుషార్‌డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పంద్రాగస్టు కవాతును మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలో పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నిర్వహించబోయే పరేడ్ రిహార్సల్స్‌ను బుధవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించారు. పరేడ్ రిహార్సల్స్‌ను ఎస్పీ స్వయంగా వీక్షించి, పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఏ.ఆర్ డిఎస్‌పి ఎస్.చంద్రమోహన్ పేరెడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుండి ఎస్పీ గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. పెరేడ్ నిర్వహించే పోలీస్ సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు సూచించారు. జిల్లా పోలీసు శాఖలో వివిధ విభాగాలలో ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బంది పతకాలు ఏ విధంగా అందుకోవాలో వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది



పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

పరేడ్ రిహార్సల్స్ అద్భుతంగా నిర్వహించారన్నారు. గురువారం జరగబోవు పంద్రాగస్టు పరేడ్‌లో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాల్గొని, తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి, మరింత సుందరంగా కవాతు నిర్వహించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చే అతిథులకు, ప్రజాప్రతినిధులకు, వీక్షించడానికి వచ్చే ప్రజలకు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరేడ్ సందర్భంగా శాంతిభద్రతలను ఉల్లంఘించే చర్యలు ఏమాత్రం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెయ్యాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, ఏ.ఆర్. డి.ఎస్.పి ఎస్.చంద్రమోహన్, వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాసరెడ్డి, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, పరేడ్ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి డిఎస్‌పిగా లక్ష్మీ నారాయణ

ప్రజాశక్తి-దర్శి



దర్శి డిఎస్‌పిగా బి. లక్ష్మీనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డిఎస్‌పిగా విధులు నిర్వహిస్తున్న టి. అశోక్‌వర్ధన్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కర్నూలులో సిబిఐలో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. డిఎస్‌పిని సిఐలు రామారావు, మల్లికార్జున, ఎస్‌ఐ సుమన్, పోలీస్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

కొండపి సిఐగా సోమశేఖర్

ప్రజాశక్తి-కొండపి



కొండపి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జి.సోమశేఖర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన చీరాల టూ టౌన్ సిఐగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కొండపి , మర్రిపూడి, పొన్నలూరు పోలీసు స్టేషన్ల సిబ్బంది సిఐని కలిసి అభినందనలు తెలిపారు. అదే విధంగా మూడు మండలాల నాయకులు కూడా సిఐని కలిసి అభినందనలు తెలిపారు.

ఎంపిడిఒగా రమణమూర్తి

ప్రజాశక్తి-కొండపి



కొండపి ఎంపిడిఒగా ఎంవి. రమణమూర్తి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బాపట్ల జిల్లా కర్లపాలెం మండల ఎంపిడిఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాలో పారిశుధ్య మెరుగు దలకు ప్రత్యేక దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎంపిడిఒను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న అంగన్‌వాడీసూపర్ వైజర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

అంగన్‌వాడీలు బాధ్యతగా పనిచేసి చిన్నారుల అభివద్ధికి తోడ్పడాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ దేవ కపావరం తెలిపారు. మండల పరిధిలోని అయ్యలూరివారిపల్లి, కష్ణంనాయునిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం తనిఖీ చేశారు. అయ్యలూరివారి పల్లిలో గర్భిణులకు బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు కల్పన, తిరుపాలమ్మ పాల్గొన్నారు.

ప్రిన్సిపల్‌గా చక్రపాణి

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పని చేస్తున్న తొట్టెంపూడి చక్రపాణి ఎఫ్‌ఎసి ప్రిన్సిపల్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది చక్రపాణికి శాలువా కప్పి సత్కరించారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం

కార్మిక శాఖ అధికారి సుబ్బరాయుడు

ప్రజాశక్తి -కనిగిరి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్మిక శాఖ, పోలీస్ శాఖ, కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'బాల కార్మిక వ్యవస్థ నుంచి పిల్లలకు స్వేచ్ఛ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అందులో భాగంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై పలు షాపులకు యజమానులకు బుధవారం అవగాహన కలిగించారు. పలు షాపుల్లో తనిఖీ చేశారు. బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలలోనే ఉండాలన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్య నేరమన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల లోపు కౌమార బాలలను



మాట్లాడుతున్న కార్మిక శాఖ అధికారి సుబ్బరాయుడు

పనులలో పెట్టుకొని వారి చేత పని చేయించుట చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుబ్బరాయుడు తెలిపారు. బాలల హక్కులకు భంగం కలిగితే 1098, 112, 100, 18001027222 ఫోన్ నంబర్ల ద్వారా సమాచారం అందిస్తే బాలలకు రక్షణ, భద్రత కల్పించబడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఛైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ పేదరికాన్ని మరింత పెంచుతుందన్నారు. పిల్లల బాల్యాన్నీ దోపిడీ చేస్తుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని సుస్థిరాభివద్ధి లక్ష్యాల్లోనూ నిర్దేశించారని ఆ దిశగా అందరూ కషి చేసి బాలల హక్కులను పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ సలోమి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కదిరి' దంపతుల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని శీలంవారిపల్లె, కోవిలం పాడు, సిఎస్.పురం కూడలిలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మిస్తున్నారు. అందులో భాగంగా దర్వాజాలు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, ఆయన సతీమణి రాణి, కుమారుడు భువనేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు



పూజలు నిర్వహిస్తున్న బాబూరావు

చందు శ్రీనివాస్, మాధవి దంపతులు, కదిరిరమణయ్య, రమణమ్మ దంపతులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

డాక్టర్ దద్దాల ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం తిమ్మారెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని ఎలికవారిపల్లి రామాలయ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నారాయణ యాదవ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు ఎక్కంటి శ్రీనివాసులరెడ్డి , వైసిపి నాయకులు వెంకటరెడ్డి,గురు ప్రసాద్, బాలాజీ, ఆది నారాయణ రెడ్డి, గురవయ్య, తిరుపతయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, వెంకటనారాయణ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ

ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లె గ్రామంలో పట్టాభిరామస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సానికొమ్ము తిరుపతిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చీకటి వెంకటసుబ్బయ్య, కత్తి తిరుపాల్, గాయం రామిరెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, పెంచకల రామకష్ణ, కొడాలి దశరథ, పరిశపోగు ఏసు పాల్గొన్నారు.

వాహన చోదకులు

రహదారి నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

వాహనదారులు రహదారి నింబం ధనలను పాటిం చాలని స్థానిక ఎస్‌ఐ రమేష్ బాబు తెలిపారు. మండల కేంద్రమైన పిసిపిల్లిలో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ వాహనాల సైలెన్సర్ల నుంచి పెద్ద శబ్దాలు రాకుండా చూసుకోవాలన్నారు. నంబర్ ప్లేట్లు ప్రభుత్వ నిబంధన మేరకే నంబర్లు వేయించుకోవాలన్నారు. తమకు ఇష్టం వచ్చినట్లు నంబర్లు, పేర్లు రాయించరాదని తెలిపారు. నంబర్ పేట్లపై సినీ హీరోలు , రాజకీయ నాయకులు, దేవుడి బొమ్మలు ఉండరాదన్నారు. కేవలం వాహనానికి సంబంధించిన అంకెలు మాత్రమే ఉండాలన్నారు. బొమ్మలు వేయించడం చట్ట విరుద్ధమన్నారు. సైలెన్సర్లు కూడా భారీ శబ్దాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పిసిపల్లి వాహన చోదకులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

పొదిలి : వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలని పొదిలి ఎస్‌ఐ కోటయ్య తెలిపారు. పొదిలి పట్టణంలోని పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్ సెంటర్‌లో బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ బైకులకు ఉన్న సైలెన్సర్లను మార్చి పెద్ద శబ్ధం వచ్చే సైలెన్సర్లను ఏర్పాటు చేసి వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వాహన దారులందరూ తమ తమ వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దర్శి: వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సిఐ వి.రామారావు అన్నారు. స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో బుధవారం వాహనదారులతో మాట్లాడారు. అతివేగం ప్రమాదకరమని తెలిపారు. బైకుపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ సుమన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపాలి

ప్రజాశక్తి- పిసిపల్లి

78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపాలని ఎంపిడిఒ కె.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పిలుపులో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగరవేయాలని నినాదంతో పిసిపిల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థులతో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయులు ఏనుగంటి తిరుపతయ్య, మడకా మధుబాబు, ఈశ్వరి ,పీపీ నరేష్ , ఎంఇఒలు సంజీవ్, ఆర్. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పొదిలి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్టెప్, జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విశ్వనాథపురం సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అసిస్టెంట్ కమిషనర్ షేక్ రజిఖ్, స్టెప్ సిఇఒ లోకేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ తారావాణి,ఎ.మాధవచారి తదితరులెెఉ పాల్గొన్నారు.

కొండపి : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కె.ఉప్పలపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుసన్న



శింగరాయకొండలో విద్యార్థుల ర్యాలీ

కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ: నేటి తరం విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించాల్సి అసరం ఎంతైనా ఉందని, జాతీయ పండుగలను విధిగా నిర్వహించుకోవాలని ఎంపిడిఒ బివి.నరసింహమూర్తి తెలిపారు. మూలగుంటపాడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాల మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల పొడవైన జాతీయ జెండాతో ప్రదర్శ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఇన్‌ఛార్జి ఎంఇఒ కె.శీనివాసులు, మూలగుంటపాడు పంచాయతీ కార్యదర్శులు కె.రామారావు, సురేంద్ర, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపిడీవోలు


భట్టిప్రోలు ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్


చీరాల ఎంపిడిఒ నేతాజీకి పూల బొకే అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంపిడిఒగా గుమ్మా చంద్రశేఖర్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎన్నికల ముందు కృష్ణాజిల్లా మొవ్వ మండలానికి బదిలీ అయ్యారు. ఆయన ఎన్నికల అనంతరం పూర్వస్థానానికి పంపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వం ఉద్యోగస్తుల బదిలీ ప్రక్రియ నేటి నుండి ఆగస్టు 30వరకు ప్రారంభం కానున్న దృష్ట్యా ఈ బదిలీ ప్రక్రియలో మరో ప్రాంతానికి బదిలీ అయ్యే అవకాశం లేకపోలేదు. ఇదిలా ఉండగా ఈఒపీఆర్డిగా ఉన్న ఊహారాణి ఎంపిడిఒగా వారం రోజులపాటు బాధ్యతలు నిర్వహించి బుధవారం గుమ్మా చంద్రశేఖర్‌కు అప్పగించారు. ఆయనకు సర్పంచులు, కార్యదర్శులు స్వాగతం పలికారు.

చీరాల : ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన కె నేతాజీని కార్యాలయ సిబ్బంది పూలతో స్వాగతం పలికారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా కర్లపాలెం బదిలీపై వెళ్ళి ఆయన ఎన్నికలు ముగియటంతో తిరిగి చీరాలకు రెగ్యులర్ ఎంపిడిఒగా బదిలీ అయ్యారు. ఆయనను పుష్పగుచ్చంతో అభినందించారు.

పంగులూరు : నూతన ఎంపిడిఒగా బి రామాంజనేయులు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్నికల ముందు ఇక్కడ ఎంపిడిఒగా పని చేశారు. ఎన్నికల సమయంలో బదిలీపై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. ఎన్నికల అనంతరం బదిలీల్లో భాగంగా ఎంపిడిఒగా తిరిగి మండలానికి బుధవారం వచ్చారు. ఎన్నికల సమయంలో ఇక్కడ పనిచేసిన ఎంపిడిఒ మ్యాథ్యూ బాబు బదిలీపై గుంటూరు జిల్లాకు వెళ్లారు. రామాంజనేయులు ఎంపిడిఒగా మూడోసారి బాధ్యతలు స్వీకరించారు.


బి రామాంజనేయులు

రేపల్లె : సాధారణ బదిలీల్లో భాగంగా ఎంపిడిఒగా కె శివపార్వతి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా వీరులపాడు నుండి బదిలీపై ఆమె రేపల్లెకు వచ్చారు. గత ఎన్నికలకు ముందు కొంతకాలం ఆమె ఇక్కడ ఎంపిడిఒగా విధులు నిర్వహించారు. ఎన్నికల సమయంలో బదిలీపై కృష్ణా జిల్లా వెళ్లారు. నూతన ప్రభుత్వంలో యధా స్థానానికి బదిలీలు చేయడంతో ఆమె బాధ్యతలు తీసుకున్నారు. ఆమెను కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. మండలంలోని సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు.


రేపల్లె ఎంపిడిఒ శివపార్వతి



రోటరీ ఆధ్వర్యంలో రక్త దానం చేస్తున్న దాతలు

రోటరీ ఆధ్వర్యంలో రక్త దానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్త హీనతతో బాధ పడుతున్న నర్రావారిపాలెంకు చెందిన చాటకొండ మధుసూదనరావుకు రక్తం అత్యవసరమని వైద్యులు సూచించడంతో ఆయన బంధువులు రోటరీ క్లబ్ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావును సంప్రదించారు. మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మేదరమెట్ల గ్రామానికి చెందిన దేవరకొండ రాజా ఓ పాజిటివ్ రక్తం దానం బుధవారం చేశారు. మురళీ సుధాకరరావు ప్రోత్సాహంతో 424వ రక్తదానం చేసినట్లు తెలిపారు. రక్తదానం చేసిన రాజాను అభినందించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పర్చూరు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం యద్దనపూడి మండలం పోలూరు గ్రామానికి చెందిన తానేటి శివరామకృష్ణ (39) ద్విచక్ర వాహనంపై గత నెల 22న పర్చూరు నుంచి స్వగ్రామం పోలూరు వెళుతుండగా పెద్దివారిపాలెం ఆర్ అండ్ బి రోడ్డు మలుపు వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ ఎన్ మోహనరావు

పత్తిలో గులాబీ పురుగుని నివారించుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

ప్రత్తి పంటలో గులాబీ రంగు పురుగును సమర్థవంతంగా నివారించుకోవాలని ఎడిఎ ఎన్ మోహనరావు చెప్పారు. మండలంలోని గొల్లపూడిలో ప్రత్తి పంటలను ఆయన బుధవారం సందర్శించారు. రైతులకు ప్రత్తిలో వచ్చే గులాబీ రంగు పురుగును తొలి దశలో, పూత దశలోనే నివారించు కావాలని తెలిపారు. పురుగు గుడ్డు దశలో వేపగింజల కసాయాన్ని కానీ, ప్రోఫ్ నోఫాస్ లీటరు నీటిలో 2 ఎంఎల్ఎ లేదా తయోడికర్బ్ 1.5 గ్రామ్ కానీ పిచికారి చేయాలని తెలిపారు. ఎకరాకు ఆరు లింగాకర్షక బట్టలు పెట్టుకొని పురుగు ఉధృతని నివారించుకోవాలని చెప్పారు. రసం పీల్చు పురుగు నివారణకు ప్రత్తి కాండంకు మందు పూయాలని సూచించారు. ప్రత్తిపైరు 30, 45, 60 రోజులపుడు మోనొక్రోటోఫోస్ 1ఎంఎల్ మందు, 20ఎంఎల్ నీటికి కలిపి ప్రత్తి లేత కాండానికి బ్రష్‌తో పూయాలని లేదా ఇమిడాక్లోప్రిడ్ మందును కూడా కాండానికి పూసి రసం పీల్చు పురుగులను నివారించుకోవచ్చని తెలిపారు. ఆర్ఎస్‌కె ఎఎస్ఎస్‌టికె గ్రామంలో ఈ పంట బుకింగ్ కంప్లీట్ చేయాలని చెప్పారు. రైతు సేవా కేంద్రాలను విజిట్ చేసి అన్ని రికార్డులను పరిశీలించారు.

18న ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ సభ్యులు గరిమిడి జగన్మోహనరావు ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఈనెల 18న మండలంలోని ముప్పవరంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చిలుకూరి వీరరాఘవయ్య బుధవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రాథమిక పాఠశాల (సుందరరావు మాస్టారు బడి) లో జరుగుతుందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో కంటి సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేస్తారని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంకు హాజరయ్యే వారు వారి ఆధార్, ఆరోగ్యశ్రీ, ఓటర్ గుర్తింపు కార్డు జిరాక్స్‌లు వెంట తెచ్చుకోవాలని కోరారు.

రోటరీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక హర్షిణి డిగ్రీ కాలేజీ విద్యార్థులు, సమీపంలోని స్థానికులకు 100 జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఎంతో మంది వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్రమని, దానిని మనం రక్షించు కోవాలని రోటరీ అధ్యక్షులు వీరయ్య అన్నారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ ప్రపంచ దేశాల న్నీ ఒడిదుడుకులు పడుతూ తప్పటడుగులు వేస్తున్నాయని, భారత దేశం ఒక్కటే ప్రజాస్వామ్య యుతంగా పురోగమిస్తూ ముందుకు పోతున్నదని పేర్కొన్నారు. జెండా ప్రాముఖ్యతను వివరించారు. ప్రతీ ఒక్కరూ దేశాన్ని ప్రేమించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, చిన్ని మురళీ కృష్ణ, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి, అళహరి హరిప్రసాద్ పాల్గొన్నారు.


రోటరీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ

భవిత కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని సత్రంబడి ఆవరణలోని భవిత కేంద్రం నందు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు బుధవారం నిర్వహించారు. సదస్సుకు హెచ్ఎం ఇట్టా రామారావు అధ్యక్షత వహించారు. సదస్సులో ఎంఇఒ భూదాటి సుధాకరరావు మాట్లాడుతూ భవిత కేంద్రంలోని మానసిక ఎదుగుదల లేని పిల్లలకు చట్టాల్లో న్యాయ పరంగా ఎన్నో వ్యసులుబాటులు ఉన్నాయని తెలిపారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మానసిక వైకల్యం కలవారికి న్యాయపరమైన తోడ్పాటు అందిస్తామని తెలిపారు. న్యాయవాది మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లి, దండ్రులకు చట్టాల గురించి అవగాహన కల్పించారు. పిల్లల సమస్యలను తల్లి, దండ్రులను అడిగి తెలుసుకుని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎంఇఒ బి సుధాకరరావు

టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా

ప్రజాశక్తి - రేపల్లె

తెలుగుదేశం సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు, టిడిపి నాయకులు శివప్రసాద్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల బీమా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం మండలం బొర్రావారిపాలెం గ్రామానికి చెందిన పలగాని గోపి తెలుగుదేశం సభ్యత్వం నమోదు చేసుకున్నారని తెలిపారు. తెలుగుదేశం కార్యకర్తలకు అండగా ఉండాలనే ఉద్దేశంతో సభ్యత్వంతో పాటు రూ.2లక్షల బీమా ప్రకటించినట్లు తెలిపారు. గోపి కుటుంబ సభ్యులకు టిడిపి సభ్యత్వ భీమా అందజేశారు.


భీమా చెక్కు అందిస్తున్న టిడిపి నాయకులు శివప్రసాద్


గృహ నిర్మాణాలపై సమీక్షిస్తున్న ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

హౌసింగ్ కాలనీలో నిర్మాణాలు నిలిచిపోయిన గృహల పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేసే విధంగా వందరోజుల యాక్షన్ ప్లాన్ కలెక్టర్ ఆదేశాల మేరకు అమలు చేయాలని ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం హనుమంతరావు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయం వారీగా ప్రతి వారానికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలితకుమారి, జెడ్పిటిసి టి ఉదయ భాస్కరి, ఎంపిడిఒ జి చంద్రశేఖరరావు, ఇఒఆర్‌డి టి ఊహరాణి, హౌసింగ్ ఎఇ సౌమ్య పాల్గొన్నారు.

కొరిశపాడు ఎస్ఐగా సురేష్‌బాబు

ప్రజాశక్తి - మేదరమెట్ల

కొరిశపాడు ఎస్ఐగా వై సురేష్ బాబు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన సాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడనని అన్నారు. స్టేషన్ సిబ్బంది ఆయనను అభినందించారు.


ఎస్ఐ సురేష్ బాబు

భారీ జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ


కర్లపాలెంలో 250 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్ ఘర్ తిరంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. మువ్వెన్నెల జెండాలతో కొత్త బస్టాండ్ నుండి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అసోసియేట్ డీన్ డిడి స్మిత్ మాట్లాడుతూ ప్రపంచ ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా దేశ సమైక్యతను సగర్వంగా చాటి చెప్పేందుకు పౌరులు ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. ఎన్ అశోక్ కుమార్, కె లావణ్య, కార్తీక్, పిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కర్లపాలెం : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ భార్గవి విద్యా సంస్థల ఆధ్వర్యంలో 250 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేత పేరాల వెంకట సురేష్ మాట్లాడుతూ జాతీయ భావాన్ని అందరిలో కలుగజేయాలనే ఉద్దేశంతో జాతీయ జెండాతో ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు జాతీయ భావాలతో కూడిన నినాదాలు చేశారు.

వేటపాలెం : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీహెచ్ స్కూల్ నుండి గడియార స్తంభం సెంటర్ వరకు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, ఎంఇఒ సుబ్బయ్య మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తిరంగ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. భారతదేశ సౌభాతృత్వం, ఐక్యతకు ప్రతీక స్వాతంత్ర దినోత్సవమని, విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేసి జయప్రదం చేయాలన్నారు. జాతీయ జెండాతో సెల్ఫీ ఫోటోలను తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం గడియార స్తంభం సెంటర్లో మానవహారంగా ఏర్పడి మహనీయుల త్యాగ ఫలాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఫణి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


వేటపాలెంలో తిరంగా ర్యాలీ ప్రారంభిస్తున్న ఎంపిడిఒ శర్మ


వెంకయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన పింగళి

ప్రజాశక్తి - బాపట్ల

స్వాతంత్ర్య ఉద్యమాలకు ఊపిరిగా సమరయోధులకు ఆయుధంగా నిలిచిన మన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య భారత జాతి కీర్తి పతాకాన్ని విశ్వవ్యాప్తం చేశారని రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ కజోడ్ మాల్ మీనా అన్నారు. ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద గల పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా బుధవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ మన జాతీయ పతాకం భారత జాతి అస్తిత్వానికి చిహ్నం అన్నారు. నేడు ఇంటింటా దేశవ్యాప్తంగా ఎగురుతున్న మువ్వెన్నెల జెండాకు తెలుగువాడు రూపకల్పన చేయడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు. తెలుగువారి గౌరవాన్ని సమున్నతంగా నిలబెట్టారని అన్నారు. దేశ, విదేశాల్లో తెలుగువారి ప్రతిష్టను ఇనుమడింప చేశారన్నారు. తర తరాలకు తరగని పేరు ప్రఖ్యాతులను భారత దేశానికి ఆర్జించి పెట్టారన్నారు. దేశ మనుగడకు మూలమైన త్రివర్ణ పతాకాన్ని అందించిన వెంకయ్యకు చిరస్మరణీయులన్నారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ కార్యదర్శి పిసి సాయిబాబు, ఎవివి ఉన్నత పాఠశాల హెచ్ఎం యడ్ల సత్యవతి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, దుర్గ, సుకన్య పాల్గొన్నారు.



దుకాణాలలో తనిఖీ చేస్తూ ప్రచారం చేస్తున్న అధికారి

బాలలతో పనిచేయిస్తే కఠిన శిక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఏ వ్యాపార వర్గాలైన, దుకాణాల నిర్వహకులైన, హొటళ్లు, పరిశ్రమల్లో, వ్యవసాయ పనుల్లోనైన బాల కార్మికులచే పనిచేయించిన యజమానులపై కఠిన శిక్షలు బాల కార్మిక చట్టాల ప్రకారం అనుభవించాల్సి వస్తుందని జిల్లా డిటిఎఫ్, లేబర్ అధికారి ఆర్ అబ్రహం అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యాక్సెస్ టు జస్టిస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బడుగు కిషోర్, కానిస్టేబుల్ డి ఏడుకొండలురెడ్డి, బాపట్లకు చెందిన సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.


కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

గురిజేపల్లిలో ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని గురిజేపల్లిలో నరసరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. గ్రామంలో 150మందికిపైగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అంతేకాక కొంత మందికి కంటి ఆపరేషన్ కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా రిఫరల్ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వైద్య సిబ్బంది, టిడిపి నాయకులు లక్ష్మయ్య, గాబ్రియేలు, ధూపాటి ఏసోబు పాల్గొన్నారు.

పైపులైన్ తొలగిస్తే... చెరువులకు నీళ్లెలా?

ప్రజాశక్తి - పర్చూరు

దశాబ్దాల కాలంగా పర్చూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి నివారణకు మార్టూరు ప్రాంతంలోని బొబ్బేపల్లి సాగర్ కాలవ నుంచి 1985లో యద్దనపూడి, పర్చూరు మండలాల్లోని గ్రామాలకు అవసరమైన తాగునీటి వనరుగా అప్పట్లో ఎన్ఎపి పైపులై నిర్మించారు. ఇది బొబ్బేపల్లి, అనంతవరం, యనమదల, పసుమర్రు, అన్నంబొట్ల వారిపాలెం ప్రాంతాల్లోని చెరువులకు నేరుగా నీరు చేరేలా ఏర్పాటు చేశారు. అన్నంబొట్ల వారిపాలెం చెరువుకు ఎన్ఎపి పైపులైన్ ద్వారా నీరు చేరటం ఇబ్బందికరమైంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రభుత్వం రూ.4కోట్ల నిధులతో కొమ్మమూరు కాలువ నుంచి పర్చూరు ప్రాంతంలోని 14 గ్రామాల చెరువులను నింపేందుకు హైడెన్సిటీ పాలీ ఇటలిన్ పైపులై నిర్మాణం చేపట్టింది. దీని పనితీరు మూన్నాళ్ళ ముచ్చటగానే మూలపడి తీవ్ర విమర్శలకు దారితీసింది. దీంతో ఇప్పటికీ నీరు విడుదల చేసినప్పుడు లీకులతో తాగునీటి జలాలు వృధాగా పోతున్నాయి. చెరువులకు పూర్తిస్థాయిలో నీరు చేరడంలేదు. లీకులున్న చోట అతుకువేస్తే రూ.10వేల చొప్పున ఎంత ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి. ప్రజల డబ్బు రూ.4కోట్లు లీకులతో దుర్వినియోగమైనట్లు ఓ వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించటం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఇలాంటి పరిస్థితుల్లో హైవే విస్తరణలో భాగంగా పైపులైన్ను తొలగించేందుకు ఎన్హెచ్ ఎఐ అధికారులు ఆ శాఖ అధికారుల అనుమతి కోసం దరఖాస్తు చేశారు. ప్రస్తుతం విస్తరణ పనులు కారంచేడు, అన్నంభట్ల వారిపాలెం గ్రామాల మధ్య జరుగుతుండగా పైపులైను తొలగించాల్సి వచ్చింది. తొలగించిన తరువాత చెరువుకు నీరు చేర్చేలా మరో పైపులైను నిర్మాణం చేపట్టాలి. ప్రస్తుతం హైవే పనులు తొలిదశలో మాత్రమే ఉన్నాయి. ఈ సమయంలో పూర్తిస్థాయిలో హైవే నిర్మాణం పూర్తి అవ్వాలంటే మరో ఏడాది కాలం పట్టే అవకాశం లేకపోలేదని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పైపులైను తొలగించి మళ్ల ఎప్పుడు ఎవరు నిర్మిస్తారనేది ప్రశ్నగా మారింది. అప్పటివరకు 14 గ్రామాలకు చెందిన తాగునీటి చెరువులను ఏ నీటి ద్వారా నింపాలనేది పాలు పోవడం లేదు. ప్రస్తుతం తాగునీటి చెరువులన్నీ వేసవి దృష్ట్యా అడుగంటి ఉన్నాయి. దీంతో చెరువులకు నీరు చేరాలంటే మార్గం కనిపించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


తొలగించనున్న సాగర్నీటి పైపులైన్

గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీరాజ్ వ్యవస్థ

ప్రజాశక్తి - వేమూరు


ఉసా రాజేష్

గ్రామ పంచాయతీల్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు కోసం ప్రభుత్వం నిధులను భారీగా పెంచి ఘనంగా వేడుకలు నిర్వహించనున్న దృష్ట్యా ఎక్కడ ఎలాంటి ఇబ్బంది పడకుండా ఆయా పంచాయతీల్లో వేడుకలు ఘనంగా నిర్వహించాలని జనసేన ఇన్చార్జి ఉసా రాజేష్ కోరారు. గతంలో పంచాయతీలకు స్వతంత్ర దినోత్సవ వేడుకలకు నిధులు దయనీయ స్థితిలో అందించేవని తెలిపారు. నేడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీలకు నిధులు పెంచారని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వాత్యంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ఘనంగా వేడుకలు ఏర్పాట్లు చేయాలని కోరారు.

ముగిసిన సర్పంచుల శిక్షణా తరగతులు


శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఎంపిడిఒ రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచులు, కార్యదర్శులకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిఫ్రెషర్ శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. శిక్షణా తరగతుల్లో భాగంగా ఎంపిడిఒ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ 3వరోజు బెస్ట్ జిపిడిపి పంచాయతీ, పూర్ జిపిడిపి గుర్తించిన అంశాలను చర్చించారు. ఎపి పంచాయతీ రాజ్ చట్టం 1994 సెక్షన్ 80, 81లో విధుల గురించి వివరించారు. సీసీ చార్జీల చెల్లింపులు, ప్రభుత్వ విధానాలు, వీది లైట్ల నిర్వహణ తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఇపిఓఆర్డి శ్రీనివాసరావు, నాగండ్ల, పావులూరు, వంకాయలపాడు, ఇడుపాలపాడు, భీమవరం, దుదుకూరు సర్పంచులు కంచర్ల పద్మావతి, బండారు సుమతి, బి లూధియా, గద్దల రత్నకుమారి, పావులూరి రమాదేవి, మలేల శ్రీనివాసరావు, ఆయా గ్రామాల కార్యదర్శులు కోటి నాగయ్య, శేషగిరిరావు, వి వెంకట్, సంపత్ కుమార్, సురేష్, గోపి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ బుధవారంతో ముగిసింది. పంచాయతీలకు ప్రభుత్వం విడుదల చేసే నిధులు, వాటి వినియోగంను మాస్టర్ ట్రైనర్లు వివరించారు. ప్రత్యేక అధికారి పి హనుమంతరావు, ఎంపిడిఒ గుమ్మ చంద్రశేఖర్, ఈఓ పిఆర్డి ఊహారాణి, ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఎఓ జలజ పాల్గొన్నారు.


సర్పంచుల శిక్షణలో సమీక్షిస్తున్న అధికారులు

వాస్తవాలు తెలుసుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలి

ప్రజాశక్తి - వేమూరు


రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ

చుండూరు మండలం చిన్నపరిమి గ్రామంలో ఇటీవల మద్యం మత్తులో ఒక వ్యక్తిని అసభ్యకరంగా దూషిస్తూ దాడి చేసి గాయపరిచిన ఘటనకు సంబంధించి సోషల్ మీడియాలో రాజకీయాలంగా ప్రచారం చేస్తూ పోస్టులు పెడుతున్నారని, ఈ ఘటనకు ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 31న షేక్ హజ్రత్ అనే వ్యక్తిని అమ్మాయి విషయంలో గొడవపడి ఏడుగురు వ్యక్తులు మర్డర్ చేసేందుకు సిద్ధపడ్డారని అన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం వారు తెనాలి జైల్లో రిమాండ్ ఖైదులుగా ఉన్నారని తెలిపారు. బాధితుడు వైద్యశాల్లో చికిత్స పొందుతూ ఉన్నాడని, మద్యం మత్తులో జరిగిన ఈ ఘటనను కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా రాజకీయ కక్షపూరిత ఘటనగా చిత్రీకరించటం సరైనది కాదన్నారు. దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదని, వాస్తవాలు తెలుసుకొని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలి తప్ప, వక్రీకరిస్తూ పోస్టులు పెడితే అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంబేద్కర్ గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి నేతల తప్పుడు ప్రచారాలపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ది చెప్పినా ఆ పార్టీ నేతల తీరు మారలేదని అన్నారు. దళిత బిడ్డలకు న్యాయం చేయలేని జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ పేరుతో కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పేరుకు అంబేద్కర్ విగ్రహం పెట్టి, పెద్ద పెద్ద అక్షరాలతో తన పేరు రాయించుకుని తన ప్రచార పిచ్చిని చాటుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ పేరు కన్నా జగన్ పేరు పెద్దదిగా ఉండడం గమనించిన అంబేద్కర్ అభిమానులు జగన్ పేరు తొలగించి ఉండవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. దాన్ని నేడు జగన్ రెడ్డి ఫేక్ వార్తలు సృష్టించి టిడిపి, ప్రభుత్వంపై బురద చల్లేందుకు యత్నిస్తున్నాడని అన్నారు. గతంలో చంద్రబాబు అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుకు హామీ ఇచ్చినప్పటికీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత హడావిడిగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మహనీయుడు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో కూడా జగన్ బ్యాచ్ అండ్ కో చేతి వాటం ప్రదర్శించినట్లు చెప్పారు. రూ.177కోట్ల బడ్జెట్‌ను రూ.404 కోట్లకు పెంచి రూ.250కోట్లకుపైగా కొట్టేసిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్‌కున్న ప్రచార పిచ్చి కారణంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేసి తన పేరు పెట్టి అంబేద్కర్‌ను అవమానించారని ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా రాష్ట్రంలో సుమారు 6,035 మంది దళితులపై దాడులు జరిగాయని, 33 మంది దళితులు హత్యకు గురయ్యారని చెప్పారు. ఎన్సీఆర్‌బి నివేదిక ప్రకారం జగన్ హయాంలో దళితులపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో నిలిచింది అంటే దళితులకు జగన్‌రెడ్డి ఎలాంటి ప్రాధాన్యత ఇచ్చారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత బిడ్డ డాక్టర్ సుధాకర్‌పై పిచ్చివాడనే ముద్రవేసి చంపించారని గుర్తు చేశారు. సాక్షాత్తు వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేస్తే జగన్‌రెడ్డి ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. మద్యం రేట్ల పెంపుపై ప్రశ్నించినందుకు చిత్తూరు జిల్లా యువకుడు ప్రకాష్‌ను చంపేశారని అన్నారు. ఇలాంటి ఘోరాలు చేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశంపై విష ప్రచారం చేయడం హాస్యాస్పదమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇంత మంది దళితులను పొట్టన పెట్టుకున్న జగన్‌కు అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని పేర్కొన్నారు.



మంత్రి గొట్టిపాటి రవి కుమార్



విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

రైతులకు పశుగ్రాస విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకున రైతులు లబ్ధి పొందాలని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం, అక్కయ్య పాలెం పరిధిలోని రైతులకు పశుగ్రాస విత్తనాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, సహాయ సంచాలక వైద్యాధికారి చీరాల చిట్టిబాబు, వేటపాలెం సహాయక సంచాలక వైద్యాధికారి పుష్పలత, చల్లారెడ్డిపాలెం సంచాలక పశు వైద్యాధికారి కృష్ణ ఆంజనేయులు పాల్గొన్నారు.

యువతకు నైపుణ్య శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - రేపల్లె

నైపుణ్య శిక్షణ తరగతులను యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర కోరారు. ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కళాశాల్లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ నందు ఈ నెల 20 నుండి నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కిల్ హబ్ సెంటర్ నందు డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ కోర్సుల ఉచిత శిక్షణ నిర్వహిస్తారని చెప్పారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థచే జారీ చేయబడిన సర్టిఫికెట్‌తో పాటు అర్హతను బట్టి వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 18 నుండి 35 ఏళ్ల స్త్రీ, పురుషులు శిక్షణకు అర్హులన్నారు. ఇంటర్, డిగ్రీ చదువుకుని పాస్ లేదా ఫెయిలైనవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు స్కిల్ డెవలప్ మెంట్ కో ఆర్డినేటర్ సిహెచ్ రవి కుమార్‌ను 93474 68946 నంబర్ నందు సంప్రదించాలని కోరారు.

ఎస్ఐగా భార్గవ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -నగరం

నూతన ఎస్ఐగా బండ్ల భార్గవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పొన్నూరులో ఎస్ఐగా విధులు నిర్వహించి ఆయన సాధారణ బదిలీలో భాగంగా వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. అసాంఘిక శక్తులపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పోలీసులు, ప్రజలు స్నేహపూరిత వాతావరణాన్ని కలిగి ఉండాలన్నారు.



ఎస్ఐ బండ్ల భార్గవ్

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

స్వాతంత్రోద్యమ కోసం పోరాటాలు చేసిన మహనీయులను యువత స్మరించుకోవాలని ఊరూరా జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి కోరారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఘంటసాల విగ్రహ కమిటీ చైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఊరూరా జనవిజ్ఞానం, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహం వద్ద జరిగిన సమావేశానికి మానవతా సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎ నాగ వీరభద్రాచారి అధ్యక్షత వహించారు. ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో భారత స్వాతంత్రోద్యమంలో దాదాభాయి నౌరోజీ, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్, అరబిందో గోష్ వంటి సమరయోధులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేశారన్నారు. 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చిందని అన్నారు. పాడుదమా స్వేచ్ఛా గీతం, ఘంటసాల దేశభక్తి చైతన్య గీతాల సంగీతవిభావరి నిర్వహించారు. కార్యక్రమంలో ఘంటసాల విగ్రహ కమిటీ చైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు, నారాయణం వెంకన్నబాబు, ఎం బద్రినారాయణ, కుంభా రాఘవయ్య, ఐక్య జయరామిరెడ్డి, ఎస్‌కె సుభాని, కిరణ్ కుమార్, శ్యాంబాబు, రమేష్, ఉషా, జయశంకర్, మణిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోట వెంకటేశ్వరరెడ్డి

విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి - చీరాల

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వాడరేవు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు దుబాయ్‌లో ఉంటున్న గెల్లి శ్రీకృష్ణ రాంకుమార్ ఆర్థిక సహకారంతో రూ.10వేల విలువైన క్రీడా పరికరాలను రోటరీ ప్రతినిధులు బుధవారం అందజేశారు. పాఠశాల్లో జరిగిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న బాలుర, బాలికల జట్టుకు విన్నర్స్ ఒక్కో జట్టుకు రూ.1116, రన్నర్స్ ఒక్కో జట్టుకు రూ.516 నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చదువులతోపాటు క్రీడల్లో బాగా రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో చండలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, జివి ప్రసాద్, హెడ్ మాస్టర్ కొతవరపు శ్రీనివాసరావు, దండా నారాయణ రావు, ఎన్ రవీంద్రబాబు, పి రామ్ నరేష్ యాదవ్, గెల్లి శ్రీకృష్ణ రాంకుమార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



క్రీడా సామాగ్రి అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

ఆర్థిక సంఘం నిధుల్లో మార్పులను పాటించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

15వ ఆర్థిక సంఘం నిధుల్లో వచ్చిన మార్పులను పాటించాలని ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శిక్షణ మూడో రోజు బుధవారం నిర్వహించారు. కొత్తపేట పంచాయతీ కార్యదర్శి బడుగు రమేష్‌బాబు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల్లోని 29 అంశాలను వివరించారు. 2020-21 నుండి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కేటాయించిన నిధులలో 70నుండి 80శాతం వరకు పంచాయతీలకు, 10నుండి 25శాతం మండల ప్రజా పరిషత్తులకు కేటాయించినట్లు తెలిపారు. 60శాతం నిధులు టైడ్ గ్రాంటు, 40శాతం అన్ టైడ్ గ్రాండ్లకు కేటాయించినట్లు వివరించారు. సెక్రటరీలు శవనం రాజశేఖరరెడ్డి, బాలిగ సురేంద్ర, పి శారద, కొమ్మనబోయిన శివలీల, వర్లం పూర్ణ కుమారి, వెన్నెల ప్రసాద్ పాల్గొన్నారు.



ఆర్థిక సంఘం నిధులను వివరిస్తున్న బి రమేష్ బాబు

ఆథరైజ్ డీలర్ వద్దే రైతులు విత్తనాలు కొనాలి

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు తమ పొలాల సాగుకు ఆథరైజ్డ్ డీలర్ దగ్గర నుంచి బిల్లుతో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని ఎఒ లావణ్య సూచించారు. లేకుంటే రైతులు మోసపోయే ప్రమాదం ఉందని తెలిపారు. బిల్లు లేకుండా ఎవ్వరూ విత్తనాలను కొనుగోలు చేయ వద్దని అన్నారు. రైతులు సాగు చేసిన పంటలన్నిటిని ఈ పంట నమోదు చేసుకోవాలని కోరారు. సెప్టెంబర్ 15లోపుగా నమోదు చేసుకుంటే ప్రభుత్వ సబ్సిడీలు, పరిహారం అందుతాయని తెలిపారు.

గ్రానైట్ కర్మాగారాల్లో ప్రమాదాలు నివారించాలి

ప్రజాశక్తి - బాపట్ల

గ్రానైట్ కర్మాగారాల్లో నిరంతరం జరుగుతున్న ప్రమాదాల నివారణకు గ్రానైట్ పాలి షింగ్ యూనిట్ యాజమాన్యం, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ కోరారు. బల్లికురవలో మంగళవారం జరిగిన ప్రమాదంలో రాజస్థాన్‌కు చెందిన రాజు చనిపోయారని, యజమాన్యం ప్రభుత్వాల వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదంలో వలస కార్మికులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బండరాయి కింద చనిపోయి సుమారు 7గంటలపైగా మృతదేహాన్ని తీయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వహించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో చనిపోయిన రాజస్థాన్‌కు చెందిన రాజు కుటుంబానికి రూ.50లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



వైఎస్ షర్మిలతో మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్

వైఎస్ షర్మిలతో ఆమంచి భేటీ

ప్రజాశక్తి - వేటపాలెం

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడిపోయిన బలరామరెడ్డి, బండ్ల బాబు, పులిపాటి బాబురావు, మల్లెల బుల్లిబాబు, శీలం శ్యామ్, షేక్ బాబు, దేవరపల్లి బాబురావు, కోటిదాసు, మేరుగ ఇస్సాక్, కె రాజు పాల్గొన్నారు.

తహశీల్దారుగా నాంచారయ్య

ప్రజాశక్తి -నగరం

నూతన తహశీల్దారుగా జి నాంచారయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఫిరంగిపురం తహశీల్దారుగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీపై బాధ్యతలను తీసుకున్నారు.



నాంచారయ్య

బైకు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - అద్దంకి

తెర్గంకి - రేణింగివరం రోడ్డులో నల్లవాగు సమీపంలో ప్రమాదం జరిగింది. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలానికి చెందిన గుడిపూడి యోహాన్, నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. 108లో వైద్యశాలకు తరలించారు.

ఉరేసుకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

వెల్లలచెరువు, అడవిపాలెం గ్రామాల మధ్య రహదారి ప్రక్కనే ఉన్న చెట్టుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకుడు గురుజిత్ సింగ్ (32) బుధవారం మృతి చెందాడు. బుధ్యమి ని అలిగ్రాకు చెందిన గురుజిత్ సింగ్ తమ్ముడు వెల్లలచెరువు రైల్వే స్టేషన్‌లో ఏడాది నుండి ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నిరుద్యోగిగా ఉన్న గురుజిత్ సింగ్ చదువుకుంటూ తమ్ముడు దగ్గర ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం 6గంటలకు గ్రామం నుండి బయటికి వెళ్లిన గురుజిత్ సింగ్ బుధవారం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికారు. పొలానికి వెళ్లిన అడివిపాలెం రైతులు సేద తీర్చుకోవటానికి చెట్టు కిందికి వెళ్లి పైకి చూడడంతో ఉరితో వేలాడుతున్న మృతదేహం కనపడింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. కుటుంబ వివాదాల వల్లే ఉరివేసుకుని మృతిచెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



'మిషన్ వాత్సల్య'ను చట్టబద్ధంగా అమలుచేయాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని చట్టబద్ధంగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సిడబ్ల్యుసి మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులతో జిల్లాస్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్ట రేట్‌లోని తన చాంబర్లో ఆయన నిర్వహిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జువెనల్ జస్టిస్ చట్టం పక్కాగా అమలుచేస్తేనే చిన్నారులకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నిరాశ్రయులైన చిన్నారులు, అనాథ బాలలు, సమ స్యలతో ఇబ్బందులు పడుతున్న చిన్నారుల సం క్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. 318 మందికి ఈ పథకం కింద లబ్ది చేకూర్చడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం 493 దర ఖాస్తు వచ్చాయన్నారు. నిబంధన మేరకు వాటిని పున:పరిశీలించాలన్నారు. చిన్నారు లకు అన్యాయం జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మహిళ సంక్షేమ శాఖ పీడీ ఉమా, బాలల సంక్షేమ మండలి ఛైర్మన్ ప్రమీల, సభ్యురాలు దుర్గాభవాని, డిసిపిఓ పురుషోత్తం, పిఓ స్వప్నప్రియ పాల్గొన్నారు.









